# శిక్ష

"సార్!"

గోపాలరావు తల పైకెత్తకుండానే తన పనిలో తాను నిమగ్నమైనట్టు నటిస్తూ ఏదో ఫైల్ సర్దుతున్నాడు.


"సార్!" మళ్లీ పిలిచాడు అర్జునరావు. ఈసారి కూడా తల పైకెత్తకుండానే ఏదో ఫైల్‌ని ముందేసుకుని పేపర్లు తిరగేయసాగాడు గోపాలరావు.

"సార్! నేను వచ్చి రెండుగంటలైంది. అలా ఆ వరండాలోనే కూర్చొని ఉన్నాను. మీరు సీట్లోకి రావడంచూసి ఆశతో ఇలా వచ్చాను" అన్నాడు అర్జునరావు.

"ఏమిటి విషయం?" అన్నట్లు తలెత్తి చూసాడు గోపాలరావు.

అతని వదనంలో 'అంకిత భావం' అనేది మచ్చుకైనా కన్పించడం లేదు. అది ప్రభుత్వ కార్యాలయమని, తను ప్రభుత్వం తరుపున ప్రజలకు సేవ చేయాలనే దృక్పధం అంతకంటే లేదు. పైగా ఆ కార్యాలయం తన స్వంతమని, అక్కడికి వచ్చేవారంతా తన దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉన్నారనీ అతని భావన.

"సార్! నా పెన్షన్ సెటిలై సంవత్సరం కావస్తోంది. పెన్షన్ తాలూకు బిల్లు మీ టేబుల్‌పై ఉంది. మీరు ఒక్క సంతకంపెడితే నా కష్టాలు గట్టెక్కినట్లే. పెన్షన్‌రాక సంవత్సరంగా ఎన్నో బాధలు పడుతున్నాను. కుటుంబసభ్యులకు తినడానికి కనీసం కడుపునిండా తిండి కూడా



జి. మేరీకృపాబాయి

పెట్టలేకపోతున్నాను” దీనాతిదీనంగా అభ్యర్థిం చాడు అర్జునరావు.

“చూడు అర్జునరావు... నువ్వు రోజూ కాళ్లు అరిగేలా ఆఫీసుచుట్టూ తిరిగినంత మాత్రాన, దీనంగా అభ్యర్థించినంత మాత్రాన నేను ఆ బిల్లుపై సతకం పెట్టేయలేను. ఆ బిల్లు తప్పులు తడికెల బిల్లు. ఇంతకీ అది ఎవరితో చేయించావు? ఆ బిల్లు చేసినవాడు అక్షరాస్యుడా? నిరక్షరాస్యుడా? వాడికి అంకెలు వచ్చా? రావా?” తీవ్రంగా ప్రశ్నించాడు గోపాలరావు.

అర్జునరావు కళ్లవెంబడి నీళ్లు తిరిగాయి.

‘తను ముప్పై ఐదు సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగం చేసాడు. నీతికి, నిజాయితీకి దర్పణంలా నిలిచాడు. మచ్చలేని శీలసంపదకు స్వచ్ఛమైన నిర్వచనంలా పేరు సంపాదించాడు. పదవీ విరమణ చేసాడు. పెన్షన్ సెటిల్ చేయించుకోడానికి సంవత్సరం పాటు కాళ్లు అరిగేలా తిరిగాడు. ఆనందంగా పెన్షన్ బిల్లు తెచ్చి సంబంధిత క్లర్కుకు ఇచ్చాడు. అతని సంతకం పడిన తర్వాతే పైఅధికారి సంతకం చేస్తాడు. తన పెన్షన్ తన చేతిలోకి వస్తుంది. కానీ చేతిలో బరువు పడందే అతను సంతకం చెయ్యడని తనకు తెలుసు. తన జేబులో చిల్లిగవ్వలేదు. అందుకే అతను ఇన్ని వంకలు పెడుతున్నాడు. బిల్లులో లోపముందని వాదిస్తున్నాడు. కానీ, నిజానికి లోపమున్నది బిల్లులో కాదని, ఆ క్లర్కు బుద్ధిలోనేనని తనకు తెలుసు. ఇప్పుడు ఏమిటి చెయ్యడం?’ మనసులో మధన పడిపోతున్నాడు అర్జునరావు.

అర్జునరావు కళ్లు చెమర్చాయి. గోపాలరావు ఆ విషయాన్ని గమనించాడు. అయినా అతని బండరాతి మనసు కరగలేదు. పైగా ఇంకా ఘనీభవించింది.

“ప్రస్తుతం నేను ఆ బిల్లును సరిచేయలేను. చాలా బిజీగా ఉన్నాను. ఒక నెలాగి రా!” విసుక్కున్నాడు గోపాలరావు.

ఒక్కసారిగా పాతాళంలోకి దిగిపోతున్నట్లుగా ఫీలయ్యాడు అర్జునరావు. గోపాలరావుపై అతనికి అసహ్యం వేసింది. నెమ్మదిగా అక్కడి నుండి కదిలి బయట వరండాలోనికి వచ్చాడు. అక్కడ ఉన్న బల్లపై కూర్చుని చెమర్చిన కళ్లను ఎవరూ చూడకుండా కర్చీఫ్‌తో తుడుచుకున్నాడు. ఎంత జాగ్రత్తపడినా అతనిని మరొక వ్యక్తి గమనించేసాడు. వడివడిగా ఆ వ్యక్తి అర్జునరావు దగ్గరకు వచ్చాడు.

“సార్! మీరు పెద్దవారు. చూడటానికి నిజాయితీకి మారుపేరులా కన్పిస్తున్నారు. ఆ గోపాలరావు సంగతి మీకు తెలియంది కాదు. చేతిలో బరువుపెడితే మీపని అయిపోతుంది. కష్టంలో కష్టం ఓ రెండువేలు వాడి చేతిలో పడెయ్యండి” సలహా ఇచ్చాడు ఆ వ్యక్తి.

“లేదు బాబూ! రెండువేలు నా దగ్గర ఉంటే ఈరోజు ఇలా వీడి దగ్గరకు దేహీ అంటూ వచ్చేవాడినికాదు” అన్నాడు బాధగా అర్జునరావు.

ఆ వ్యక్తి రెండు నిముషాలు ఏదో ఆలోచించాడు. వెంటనే ఏదో తట్టిన వాడిలా తన పర్సు బయటికితీసి, నాలుగు ఐదొందలనోట్లు గోపాలరావు చేతిలోపెట్టాడు.

అతని మానవత్వానికి అర్జునరావు చలించిపోయాడు.

“వద్దు బాబూ! ఉచితంగా నేను ఎవరినుండీ ఏమీ ఆశించను. ప్లీజ్!” అంటూ సున్నితంగా అతని సహాయాన్ని తిరస్కరించాడు అర్జునరావు.

వెంటనే అర్జునరావు దృష్టి అతని జేబుపై

ఉన్న బంగారు ఉంగరంపై పడింది. ఆ ఉంగరం అతని పెళ్లినాటిది. ఆ మధుర జ్ఞాపకానికి గుర్తుగా ఆ ఉంగరాన్ని అతను పదిలంగా ఉంచుకున్నాడు.

"ఇక ఈ ఉంగరాకి కాళ్లు వచ్చేసాయి. తన సమస్యకి పరిష్కారం ఈ ఉంగరం మాత్రమే" అనుకుంటూ వడివడిగా వెళ్లి ఆ ఉంగరాన్ని అమ్మేసి గోపాలరావు చేతిలో రెండువేలు పెట్టాడు.

గోపాలరావు వదనం ప్రసన్నతను సంతరించుకుంది. చిరునవ్వు అతని ముఖంపై దోబూచులాడింది.

"అర్జునరావుగారూ! పది నిముషాల క్రితమే మీ బిల్‌పై సంతకం పెట్టేసాను" నవ్వుతూ బిల్ అందించాడు గోపాలరావు. డబ్బు చేసిన అద్భుతాన్ని మరొకసారి ప్రత్యక్షంగా తిలకించాడు అర్జునరావు. కానీ ఎన్నో ఏళ్లుగా పదిలంగా దాచుకున్న ఉంగరం అనే మధుర జ్ఞాపకాన్ని తను తుడిచేసుకున్నందుకు అతని మనసు బాధతో విలవిల్లాడింది. అక్షరాలా రెండువేలు గోపాలరావు చేతిలో ఉచితంగా పెట్టి, ఉస్సురుమంటూ ఆ కార్యాలయం నుంచి బయటికి వచ్చాడు.

ఉదయం నుంచీ ఏమీ తినకపోవడంతో కడుపులో ప్రేవులు గోలచేస్తూండడంతో కార్యాలయం బయట ఉన్న టీస్టాల్ దగ్గర టీ త్రాగడానికి వెళ్లాడు అర్జునరావు. నీరసంగా అక్కడి బల్లమీద కూర్చున్నాడు.

టీ త్రాగుతూ రోడ్డుపై వెళ్లేవారిని పరిశీలిస్తున్నాడు అర్జునరావు. ఆఫీసు టైం అయిపోయిం




హైదరాబాద్‌లో చిరాన్ ఫోర్ట్ క్లబ్‌లో జరిగిన యగళ్ల ఫౌండేషన్ - 2009 అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్నవారు శ్రీ ఎ.బి.కె. ప్రసాద్, డా॥ యగళ్ల పద్మ, శ్రీ యగళ్ల రామకృష్ణ డా॥ వెలగా వెంకటప్పయ్య, రెవెన్యూ మంత్రి శ్రీ ధర్మాన ప్రసాదరావు, త్రిపుర తరపున వారి కుమార్తె డా॥ వింధ్య) చిరాన్ ఫోర్ట్ క్లబ్ అధినేత. ఈ అవార్డులు శ్రీయుతులు రావి కొండలరావు, త్రిపుర, వెలగా వెంకటప్పయ్య గార్లకు ఇచ్చారు.

దేమో ఒక్కొక్కరే ఇంటికి వెళ్లిపోతున్నారు. రెండు నిముషాల తర్వాత 'ధన్'మని పెద్ద శబ్దం వినపడింది. అర్జునరావు ఉలిక్కిపడి అటువైపు చూసాడు. ఒక్కసారిగా షాక్ తిన్నాడు.

తన కొత్త వాహనంపై వేగంగా వస్తూ ఎదురుగా వస్తున్న లారీని గుద్దేశాడు గోపాలరావు. ఆ వేగానికి అతని వాహనం ఎగిరి వెళ్లి అంత దూరంలో పడింది. వాహనం తుక్కుతుక్కు అయింది. గోపాలరావు చేతికి బాగా దెబ్బ తగిలింది. అయితే ప్రాణాపాయం నుంచి బయట పడ్డాడు. లారీ డ్రైవర్ లారీని ఆపేసాడు. తప్పంతా గోపాలరావుదే అని అక్కడి వారంతా తేల్చిచెప్పడంతో లారీ డ్రైవర్ తన లారీ తీసుకుని వెళ్లిపోయాడు. చేసేదిలేక గట్టిగా కళ్లు మూసుకున్నాడు గోపాలరావు.

గోపాలరావు మనసులో ఏవేవో ఆలోచనలు సుడులు తిరుగుతున్నాయి. దెబ్బ తగిలిన చేతిని అలానే గట్టిగా నొక్కి పట్టుకున్నాడు. అతనికి ఏదో అర్థమవుతోంది. ఏవేవో సంఘటనలు అతని కళ్లముందు ప్రత్యక్షమవుతున్నాయి.

"తను ఈ రోజు అక్రమంగా రెండువేలు సంపాదించాడు. ఒక పెన్షనర్‌ని క్షోభపెట్టి మరీ రెండువేలు వసూలు చేసాడు. ఆ సొమ్ము భద్రంగా పర్సులో పెట్టుకున్నాడు. ఒక వృద్ధుడిని ఉసూరుమనిపించాడు. ఫలితంగా తనకు తగిన శాస్తి జరిగింది. అయితే ఈ శిక్ష తనకు ఆ వృద్ధుడు వేయలేదు. వేయలేడు కూడా. అంటే భగవంతుడే తనకు ఈ శిక్ష వేసాడు. తన కొత్త వాహనం తుక్కుతుక్కు అయింది. దానిని రిపేరు చేయించడానికి పదివేలకు పైగా ఖర్చు అవుతుంది. తన చేతిగాయం తగ్గాలి. చూడబోతే చేతికి ఫ్రాక్చర్ అయినట్లుగా ఉంది. హాస్పిటల్ ఖర్చు ఎంత అవుతుందో! అక్రమంగా సంపాదించిన డబ్బు దక్కదు సరికదా దానికి పదిరెట్లు

**త్వరలో...**

## లాయర్ కథలు

జీవన వ్యవహారంలో నిత్యం అనేక మందితో లావాదేవీలు తప్పవు. అందుకు సంబంధించిన సమస్యలూ తప్పవు.

న్యాయపరమైన పరిష్కారాలతో, సమస్యలకు కథారూపం కల్పిస్తూ, అందరికీ అర్థమయ్యే రీతిలో న్యాయశాస్త్ర పరిజ్ఞానం కలిగించేలా 'లాయర్ కథల్ని' సుప్రసిద్ధ రచయిత, సీనియర్ లాయర్ శ్రీ కాటూరు రవీంద్ర త్రివిక్రమ్ 'కథాకేళి'కి ప్రత్యేకంగా అందిస్తున్నారని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం.

– ఎడిటర్

ఎక్కువ డబ్బు చేజారిపోతుంది".

ఒక కొత్త సత్యాన్ని కనిపెట్టిన ఫీలింగ్ గోపాలరావు మనసులో బలంగా మెదిలింది. అక్రమంగా డబ్బు సంపాదించే వాళ్లందరినీ ఒక్కసారిగా గుర్తుచేసుకున్నాడు గోపాలరావు. వారంతా జీవన ప్రాంగణంలో అభివృద్ధికి నోచుకోక, ఏదో ఒక రకంగా జీవితంలో విలువైనవి ఎన్నో కోల్పోతున్నట్లు గమనించాడు గోపాలరావు.

"ఇకపై ఒక్క రూపాయి కూడా లంచం తీసుకోకూడదు. అక్రమంగా వచ్చిన దేనినీ అంటకూడదు" అనుకుంటూ గట్టిగా నిర్ణయం తీసుకున్నాడు గోపాలరావు.

గోపాలరావుకు పడిన శిక్షను కళ్లారాచూసిన అర్జునరావు తనకు తెలిసిన జీవితసత్యాలను స్మరణకు తెచ్చుకున్నాడు.

"అక్రమార్జన అందకుండాపోతుంది. కష్టార్జితమే దక్కుతుంది" అనుకున్నాడు. ●